PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

మంగళవారం 21-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 226 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## అంతరిక్షంలో అస్సామీ నృత్యం..

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అమెరికాకు చెందిన ఓ వ్యోమగామి..



2లో..

## దేశంలో అత్యధికంగా మల్కాజిగిరిలో 37లక్షలు..

### లక్షద్వీప్‌లో 58వేల ఓటర్లు

ప్రస్తుతం లోక్‌సభ నియోజకవర్గాల ఓటర్లలో భారీ వ్యత్యాసం ఉందని, దీంతో అధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గాల ఎంపీలు ప్రజలకు సేవ చేయడంలో కష్టమవుతోందని అమిత్ షా ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. పేజి 2లో ▶



## చల్లని కబురు..

### హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం

హైదరాబాద్: ఎండ వేడిమికి తాళలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్న హైదరాబాద్ నగర ప్రజలను వరుణుడు సాంత్వన పరిచాడు. హైదరాబాద్‌లో పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన పడుతోంది. చింతల్‌లోని పద్మానగర్‌లో ఈదురుగాలుల ధాటికి భారీ వృక్షం నేల కూలింది. పేజి 2లో ▶



## ఆ ఇద్దరి పేర్లు ఆమోదించాలని..

### గవర్నర్‌ను కలిసిన రేవంత్



- రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఏ సభలోనూ (అసెంబ్లీ లేదా కౌన్సిల్) సభ్యుడు కాకపోయినా ఒక వ్యక్తిని మంత్రిగా నియమించవచ్చు.
- అయితే, ఆ వ్యక్తి ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నికవ్వాలి.
- అజారుద్దీన్ గారు మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఈ ఏప్రిల్ 30 నాటికి ఆరు నెలలు పూర్తవుతాయి.

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిశారు. పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని కోరారు. ప్రొ.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. ఆరు నెలల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిశారు.



## సైబర్ మోసాల భారీ నెట్‌వర్క్‌ను ఛేదించిన హైదరాబాద్ పోలీసులు

- 9 రాష్ట్రాల్లో సోదాలు: మొత్తం 16 ప్రత్యేక బృందాలు కలిసి 9 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించాయి.
- మొత్తం అరెస్టులు: 52 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
- ముఠా స్వరూపం: అరెస్టు అయిన వారిలో 32 మంది బ్యాంకు అధికారులు, 15 మంది మ్యూల్ ఖాతాదారులు (అద్దె ఖాతాలు ఇచ్చేవారు), 5గురు మధ్యవర్తులు ఉన్నారు.

హైదరాబాద్: దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ పోలీసులు ఛేదించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్-2.0' పేరుతో 9 రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించిన పోలీసులు పలువురు బ్యాంకు అధికారులు సహా 52 మంది నిందితులను అరెస్టు చేశారు. పెట్టుబడి స్కామ్‌లు, ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్టు పేరుతో అమయాకులను బెదిరించిన నేరగాళ్లు భారీగా సొమ్మును దోచుకున్నట్లు తేల్చారు. సైబర్ ముఠాకు అండగా నిలుస్తున్న బ్యాంకు అధికారులే లక్ష్యంగా ఆపరేషన్ కొనసాగినట్లు పోలీసులు వెల్లడించారు. పేజి 2లో ▶

## అబద్ధాల పునాదులపైనే రేవంత్ సీఎం అయ్యారు: బండి సంజయ్

హైదరాబాద్: అబద్ధాల పునాదులపైనే రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆ అబద్ధాలతోనే మహిళా లోకాన్ని మోసం చేశారని విమర్శించారు. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. తులం బంగారం, స్కూటీ ఇస్తానంటూ నిలువునా ముంచారని ఆక్షేపించారు. మహిళా బిల్లును అడ్డుకొని దక్షిణాదికి ద్రోహం చేశారని, కేసీఆర్ తరహాలోనే రేవంత్‌రెడ్డి కూడా అబద్ధాలు, మోసాలతోనే పాలన చేస్తున్నారని మండిపడ్డారు.



## మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు: ఎంపీ చామల

హైదరాబాద్: ఇండి కూటమిపై భాజపా దుష్ప్రచారం చేస్తోందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని.. డీలిమిటేషన్‌కు వ్యతిరేకమని స్పష్టం చేశారు. భాజపా దుష్ప్రచారాన్ని మహిళలు పట్టించుకోవద్దని కోరారు."మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. మహిళా రిజర్వేషన్ల బిల్లు 2023లోనే ఆమోదం పొందింది. తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి కోసమే మళ్లీ బిల్లు తెచ్చారు. 2023లో బిల్లు ఆమోదం పొందినా.. 2024లో రిజర్వేషన్లు అమలు చేయలేదు" అని చామల పేర్కొన్నారు.



## లారీని ఢీకొన్న కారు.. తల్లి, కుమారుడి మృతి

అడ్డాకుల: మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో తల్లితో పాటు నాలుగేళ్ల కుమారుడు మృతి చెందాడు. మృతులను వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామస్థులుగా గుర్తించారు. యాదగిరిగుట్టకు వెళుతుండగా ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.




## అన్న క్యాంటీన్లకు భువనేశ్వరి రూ.76 లక్షల విరాళం



2లో..

## తితిదే అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.1.08 కోట్లు విరాళం



తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విజయవాడకు చెందిన వెలగపూడి విజయలక్ష్మి రూ.1.08 కోట్లు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని తితిదే ఆదనపు ఈవో క్యాంప్ కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి శనివారం సాయంత్రం ఆమె అందజేశారు.

## అన్నమయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలవ్వాలి: సీఎం చంద్రబాబు



- అన్నమయ్య జిల్లా మోడల్: నీటి సంరక్షణలో అన్నమయ్య జిల్లా అనుసరిస్తున్న విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు.
- ఆ జిల్లా కలెక్టర్‌ను ఈ ప్రాజెక్టుకు నోడల్ అధికారిగా నియమించారు.
- భూగర్భ జలాలు పెరగడం వల్ల బోర్ల ద్వారా నీటిని తోడేందుకు అయ్యే విద్యుత్ భారం తగ్గుతుందని, ఆ మిగిలిన నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించవచ్చని సీఎం వివరించారు.
- రాష్ట్రంలోని అన్ని ఆలయాల పుష్కరిణిలను 'జలధార' కింద నీటితో నింపాలని సూచించారు.
- ఈ కార్యక్రమం కేవలం ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలని

అమరావతి: 'జలధార- జలహారతి' కార్యక్రమంపై సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులను అధికారులు సీఎంకు వివరించారు. జలధార ప్రాజెక్టుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను నోడల్ అధికారిగా సీఎం నియమించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందన్నారు. విద్యుత్ భారం తగ్గితే ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వాడవచ్చని చెప్పారు." జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి. అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులు పర్యవేక్షించాలి. నీటి సంరక్షణలో అన్నమయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలు కావాలి. జలధార-జలహారతిలో ప్రజలను భాగస్వాములను చేయాలి" అని సీఎం సూచించారు.

## పవన్ త్వరగా కోలుకోవాలి.. ప్రధాని మోదీ



- పవన్ కల్యాణ్ గారికి ఫోన్ చేసిన ప్రధాని మోదీ, ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు.
- పవన్ కల్యాణ్ గారు చాలా ధైర్యశాలి అని, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రధాని ఆకాంక్షించారు.
- ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కూడా పోస్ట్ చేశారు.

దిల్లీ: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా తీశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పవన్ చాలా ధైర్యశాలి అని, త్వరగా కోలుకుంటారని ఆకాంక్షించారు. పవన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు చేశారు. కొద్దినెలలుగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్.. శుక్రవారం అధికారులతో చర్చిస్తున్న సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. 2లో..

## 'సన్నిధి గొల్ల'

### వివాదం వార్తల్ని ఖండించిన తితిదే




2లో..

- 'సన్నిధి గొల్ల' వివాదంపై స్పష్టత: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో 'సన్నిధి గొల్ల' అనే వ్యవస్థే లేదని తితిదే స్పష్టం చేసింది. లేని పదవిని సృష్టించి, తొలి దర్శనానికి దూరం చేశారన్న వార్తలు కేవలం భక్తులను తప్పుదారి పట్టించడమేనని తెలిపింది.

# సంపాదకీయం

## దక్షిణాదికి ముందుంది ముప్పు!

కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శుక్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు.డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది.అన్నీ సాధించుకోగలిగిన మోదీ–షా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది.క్షవరం అయితే గానీ వివరం తెలియదు అని అంటారు. ఈ విషయంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ మినహాయింపు కాదు. వరుస విజయాల రుచి మరిగిన పార్టీలు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో తప్పటడుగులు వేస్తుంటాయి. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరాభవాలు ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీకి కూడా అనుభవంలోకి వస్తున్నాయా? రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి పార్లమెంటులో తగిన బలం లేకపోయినా డీలిమిటేషన్ బిల్లుతో మహిళా రిజర్వేషన్ బిల్లును జోడించిన ఎన్డీయే ప్రభుత్వానికి శుక్రవారంనాడు లోక్‌సభలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు లోక్‌సభ, శాసనసభ సీట్లను 50 శాతం వరకు పెంచి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని మోదీ తలపోశారు. తన హయాంలోనే ఇవన్నీ జరుగుతాయని ప్రధానమంత్రి వివిధ సందర్భాలలో అనధికారికంగా చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో వరుస విజయాలతో జోరు మీదున్న బీజేపీ, ఈ విషయంలోనూ విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులూ భావించారు. అయితే ఎక్కడో లెక్కలు తప్పాయి. ఆరంభంలోనే కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఉద్దేశాలు మంచివే అయినా వాటి సాధనకు ప్రతిపక్షాల సహకారం అవసరం అని గుర్తించి ఉంటే బీజేపీకి ఈ పరిస్థితి ఎదురై ఉండేది కాదేమో! కేంద్ర పెద్దలు మితిమీరిన విశ్వాసంతో వ్యవహరించడం వల్ల గతంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా శుక్రవారంనాడు లోక్‌సభలో వీగిపోయింది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఏదో ఒక మ్యాజిక్ చేయకపోతారా అని ఎన్డీయే ఎంపీలు ఆశపడ్డారు. అంతకు మించి వారికి ఏమీ తెలియదు. ప్రధాని మోదీ శక్తియుక్తులపై వారికి ఉన్న ధీమా వల్ల రాజ్యాంగ సవరణ బిల్లులకు అవసరమైన మద్దతును ఎలా సమకూర్చుకోబోతున్నారు? అని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కూడా ప్రశ్నించలేదు. పేరుకు ఎన్డీయే కూటమి అయినా అక్కడ సమష్టి నిర్ణయాలకు తావు లేదు.విషయం ఏదైనా ప్రధాని మోదీ అనుకున్నదే జరుగుతోంది. దేశ రాజకీయాల్లోనే ఆయన ఇప్పుడు తిరుగులేని శక్తిగా ఉన్నందున స్వపక్షం గానీ, మిత్రపక్షాలు గానీ ప్రశ్నించే సాహసం చేయడంలేదు. డీలిమిటేషన్ బిల్లులో అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని పేర్కొనలేదు. జనాభా ప్రాతిపదికన అని మాత్రమే బిల్లులో ప్రస్తావించారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని ప్రచారం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామి అని అందరూ భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి కూడా సదరు బిల్లులో ఏముందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులకు ఫోన్లు చేసి అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెంచబోతున్న విషయం తెలుసుకున్నారు. నిజానికి 50 శాతం సీట్లు పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. ఈ కారణంగా నిరసనలు సద్దుమణిగాయి. అయితే సభలో అవసరమైన మెజారిటీ లేనప్పుడు ఏకాభిప్రాయ సాధన ద్వారా బిల్లులకు ఆమోదం పొందడం ఆనవాయితీగా వస్తోంది. డీలిమిటేషన్‌కు రాజ్యాంగ సవరణ అవసరం అయినప్పుడు దానిపై అన్ని రాజకీయ పార్టీలనూ సంప్రదించి ఉండవలసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును దానికి జోడించడం ద్వారా మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితి ఇండియా కూటమికి కల్పించవచ్చునని కేంద్ర పెద్దలు తలపోసి ఉంటారు. ఈ కారణంగానే ఏకపక్షంగా వ్యవహరించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల విషయంలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పెద్దలు తమ నిబద్ధతను వివరించి ఉండాల్సింది. అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరుగుతాయని చెప్పి ఆ మేరకు బిల్లులో మార్పులు చేసి ఉండవలసింది. కారణం తెలియదు గానీ, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం కూడా జరగలేదు. భారతీయ జనతా పార్టీ ఎంపీలకు కూడా ఏం జరగబోతున్నదో తెలియలేదు. అంతా మోదీ––షాలు చూసుకుంటారని వారు భావించారు. రాజ్యాంగ సవరణ బిల్లులను ఏకాభిప్రాయంతో ఆమోదింపజేసుకోవాలి. లేని పక్షంలో సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ సమకూర్చుకోవాలి. ఈ రెండూ జరగకపోవడం వల్ల మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లు కూడా వీగిపోయింది. ఇది కేంద్ర ప్రభుత్వానికి తొలి ఓటమి. ఇంకా చెప్పాలంటే ఇదొక అపశకునం. ఈ టర్మ్‌లోనే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు డీలిమిటేషన్ చేసి 2029లో జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టాలన్న ప్రధాని మోదీ సంకల్పం ఇప్పుడు ప్రశ్నార్థకం అయింది. ఈ పరిణామం ప్రతిపక్షాల విజయమా? అధికార కూటమి అపజయమా? అన్నది పక్కనపెడితే ప్రధాని మోదీ తలపోసిన మూడు అంశాలు వాంఛనీయమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రయత్నాలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. డీలిమిటేషన్ కోసం కూడా రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. సీట్ల సంఖ్య పెరగాలని కోరుకుంటున్నాయి. జమిలి ఎన్నికలు కూడా దేశానికి అవసరమే. ఇందులో ప్రధాని మోదీకి రాజకీయ స్వార్థం ఉందా? అంటే ఉండవచ్చు.ఏ రాజకీయ పార్టీ అయినా స్వీయ రాజకీయ ప్రయోజనాలను వద్దనుకోదు కదా? అయితే ఇప్పటివరకు అనుకున్నవి అన్నీ సాధించుకోగలిగిన మోదీ––షా ద్వయం ఇప్పుడెందుకు వైఫల్యం చెందారు? అని ప్రశ్నించుకుంటే, మితిమీరిన ఆత్మవిశ్వాసమే కారణం అన్న సమాధానం లభిస్తుంది. రాజకీయంగా ఇప్పటివరకు వారి పాచికలన్నీ పారాయి. రాజ్యసభలో తగిన సంఖ్యా బలం లేకపోయినా అనేక బిల్లులకు ఆమోదం పొందగలిగారు. ఇప్పుడు రాజ్యాంగ సవరణ బిల్లుల విషయంలోనే అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. స్వపక్షంలోనే కాకుండా భాగస్వామ్య పక్షాలలో కూడా వారిరువురి ప్రతిష్ఠకు ఇదొక మచ్చగా నిలుస్తుంది. ఇంతకూ ఈ పరిస్థితి ఎందుకు ఎదురైంది అని ప్రశ్నించుకుంటే, జాతీయ స్థాయిలో కూడా ఏకపక్ష నిర్ణయాలకు దారులు వేయడమే కారణం అని తెలుస్తోంది. రాజకీయ పార్టీలలో వ్యక్తి ఆరాధన పెరిగిపోతున్నది. వ్యక్తి ఆరాధన కారణంగానే కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత దుస్థితి దాపురించింది. సమష్టి నిర్ణయాలకు తావు లేకుండా, భిన్నాభిప్రాయాలను ప్రోత్సహించకుండా ఆ కుటుంబం అనుకున్నదే ఫైనల్ అన్నట్టుగా పార్టీ నడిచింది. ఫలితంగా కాంగ్రెస్ బలహీనపడుతూ వచ్చింది. భారతీయ జనతా పార్టీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉండేది. సమష్టి నాయకత్వం ఉండేది. పార్టీని సరైన మార్గంలో నడిపించడం కోసం ఆరెస్సెస్ వంటి సంస్థలు ఉండనే ఉన్నాయి. అయితే నరేంద్ర మోదీ, అమిత్ షా ప్రాబల్యం పెరగడం మొదలయ్యాక బీజేపీలో కూడా పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ బాటలోనే వ్యక్తి ఆరాధన మొదలైంది. పార్టీని మించి ప్రధాని మోదీ ఎదిగిపోయారు. ఆయన అనుకున్నదే పార్టీ నిర్ణయంగా చెలామణి అవుతూ వస్తోంది. నంబర్ వన్, నంబర్ టూ తర్వాత ఆ పార్టీలో ఎవరికీ ప్రాధాన్యం లేదన్న అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. ఇందుకు అనుగుణంగా పార్టీపరంగానూ, ప్రభుత్వపరంగానూ నిర్ణయాలన్నీ వారిద్దరి కనుసన్నల్లోనే జరుగుతూ వచ్చాయి. పార్టీ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థ కూడా ఇందుకు అలవాటు పడిపోయాయి. ఏ ఎన్నిక జరిగినా పార్టీని గెలిపించే బాధ్యతను వారిరువురే చేపట్టారు. ఫలితంగా సొంతంగా ఆలోచించడం అనే ప్రక్రియకు బీజేపీ నాయకులు స్వస్తి చెప్పారు. మంచైనా చెడైనా ప్రధాని మోదీయే చూసుకుంటారులే అనే అభిప్రాయానికి వచ్చారు. ఈ కారణంగానే డీలిమిటేషన్ వంటి రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన మద్దతు ఎలా సమకూర్చుకోబోతున్నారని స్వపక్షంవారు గానీ, మిత్రపక్షాలు గానీ ప్రశ్నించలేదు.

## సైబర్ మోసాల భారీ నెట్‌వర్క్‌ను ఛేదించిన హైదరాబాద్ పోలీసులు

మొదటిపేజీ తరువాయి

నిందితుల్లో 32 మంది బ్యాంకు అధికారులు, 15 మంది మ్యూల్ ఖాతాదారులు, ఐదుగురు మీడియేటర్లు ఉన్నారు. నేరగాళ్లతో కుమ్మక్కైన బ్యాంకు అధికారులు.. అక్రమంగా వారికి ఖాతాలు తెరిచి ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో 16 ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. దర్యాప్తులో విస్తుపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. బాధితుల సొమ్మును దారి మళ్లించేందుకు నేరగాళ్లు ఏకంగా 350 బ్యాంకు ఖాతాలను వినియోగించినట్లు గుర్తించారు. ఈ ఖాతాలకు దేశవ్యాప్తంగా నమోదైన సుమారు 850 సైబర్ కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం రూ.150 కోట్ల మేర మోసాలు జరిగినట్లు పోలీసులు నిర్ధరించారు.

## చల్లని కబురు.. హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం

మొదటిపేజీ తరువాయి

దీంతో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలు ద్విచక్రవాహనాలు ధ్వంసమయ్యాయి. కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్టీయూ, నిజాంపేట్, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల ప్రాంతాల్లో వడగళ్ల వాన కురుస్తోంది. మరోవైపు సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. న్యూ బోయిన్‌పల్లి, లోతుకుంట, తిరుమలగిరి, బొల్లారం తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది.

## 'సన్నిధి గొల్ల' వివాదం వార్తల్ని ఖండించిన తితిదే

మొదటిపేజీ తరువాయి

తిరుపతి: అప్పలాయగుంట 'సన్నిధి గొల్ల'పై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను తితిదే ఖండించింది. అవన్నీ అవాస్తవమని తేల్చి చెప్పింది. అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ' తొలి దర్శనానికి సన్నిధి గొల్ల దూరం' అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో తితిదే స్పందించింది. 'సన్నిధి గొల్ల' అనే పదవే ఆ ఆలయంలో లేనప్పుడు, ఆ పేరుతో వార్తలు రావడం భక్తులను తప్పుదారి పట్టించడమే అవుతుందని తెలిపింది. వార్తల్లో ప్రస్తావించిన వెంకటేశ్ తితిదేకి చెందిన రెగ్యులర్ ఉద్యోగి కాదని, ఆయన శ్రీపద్మావతి హాస్పిటాలిటీ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ద్వారా తితిదే విభాగంలో కాంట్రాక్ట్ వర్కర్‌గా మాత్రమే పని చేస్తూ ఉండేవారని తెలిపింది. భక్తుల నుంచి అతడిపై ఫిర్యాదులు ఎక్కువగా రావడంతో సదరు కాంట్రాక్టర్ అతడిని ఉద్యోగం నుంచి తొలగించారని తెలిపింది. ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో అతడిని పిలిచి, ఆరోపణలకు సంబంధించిన వివరాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలని మాత్రమే కోరినట్లు పేర్కొంది. ఈ క్రమంలో విజిలెన్స్ అధికారులు అతడిని నిర్బంధించారని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది.

## పవన్ త్వరగా కోలుకోవాలి.. ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లగా.. వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు.

ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "నా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు సమయం కేటాయించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు. నేను త్వరగా కోలుకోవాలన్న మీ ఆకాంక్ష.. నాకు గొప్ప బలాన్ని ఇస్తోంది. మీ నిరంతర మద్దతుకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను" అని పవన్ పేర్కొన్నారు.

## 'చెన్నై సూపర్-6'.. నగరం కోసం డీఎంకే ప్రత్యేక మ్యానిఫెస్టో

చెన్నై: అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఓటర్లపై హామీల వర్షం కురిపించిన అధికార డీఎంకే



పార్టీ.. తాజాగా చెన్నై వాసుల మనసులూ గెలుచుకునేందుకు ప్రత్యేక మ్యానిఫెస్టోను ప్రకటించింది. 'చెన్నై సూపర్-6' పేరిట నగర ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలు తీసుకొచ్చింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పార్టీ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఆదివారం ఆవిష్కరించారు. నగరవాసుల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

చెన్నై సూపర్-6లో ఆరు అంశాలను డీఎంకే ప్రస్తావించింది. నగరంలో సౌకర్యాలు మెరుగుపరచడం, వెయ్యి మినీ బస్సులు, ఏఐ సాయంతో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయం తగ్గించడం వంటివి ఇందులో ఉన్నాయి. నీటి కాలువలు, కీలక రహదారి ప్రాజెక్టులు పూర్తి చేయడం, రహదారుల వెంబడి చెట్ల పెంపకం, ప్రపంచ స్థాయి సదుపాయాల కల్పన వంటి హామీలు ఇచ్చింది. మెట్రో రైలు విస్తరణ, వీధి కుక్కల నియంత్రణ, వెటర్నరీ డాక్టర్ల సంఖ్యను మూడింతలు చేయడం, క్షేత్రస్థాయి సిబ్బంది పెంచడం వంటివీ జోడించింది. యువతను ఆకట్టుకోవడానికి రూ.10వేల కోట్ల టెక్నాలజీ హబ్ ఏర్పాటు వంటి హామీలు గుప్పించింది.

ఎందుకు కీలకం?

తమిళనాడులో ఎన్నికలు ఒక ఎత్తైతే రాజధాని చెన్నైలో పోరు మరో ఎత్తు. ఇక్కడ పట్టు సాధిస్తే ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సులువని రాజకీయ విశ్లేషకులు చెప్పే మాట. అందుకే అన్ని పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే డీఎంకే ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకురావడం గమనార్హం. గ్రేటర్ చెన్నై పరిధిలోని 22 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో డీఎంకే ఏకంగా 20 స్థానాల్లో పోటీ చేస్తోంది. ముఖ్యమంత్రి స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మరో

## అంతరిక్షంలో అస్సామీ నృత్యం..

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (×ూా)లో అమెరికాకు చెందిన ఓ వ్యోమగామి.. అస్సామీ జానపద నృత్యం 'బిహు'ను ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తున్న ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అస్సామీ నూతన సంవత్సరానికి గుర్తుగా రాష్ట్రం 'రంగాలి బిహు' చేసుకుంటున్న వేళ ఇది ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికన్ వ్యోమగామి మైక్ ఫింక్ సతీమణి రెనితా సైకియా అస్సామీ మూలాలు కలిగిన మహిళ. ఫింక్ తన మెడలో అస్సాం సంస్కృతికి ప్రతీక అయిన 'గమోసా' (స్కార్ఫ్) ధరించి.. ఐఎస్‌ఎస్‌లో బిహు నృత్యం చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. దీన్ని అస్సాం సీఎం హిమంత పోస్ట్ చేస్తూ.. "అస్సామీ సంస్కృతిపై ప్రత్యేక ఆదరణ చూపిన వ్యోమగామి మైక్ ఫింక్‌కు ధన్యవాదాలు. 'బిహు బినందియా' సందర్భంగా ఈ నృత్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి సారించిన అనంతరం దీనికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోంది" అని పేర్కొన్నారు.

2023 ఏప్రిల్‌లో గువాహటిలో దాదాపు 10 వేల మంది కళాకారులు కలిసి ప్రదర్శించిన బిహు నృత్య కార్యక్రమమే 'బిహు బినందియా'. దీనిని ప్రధాని మోదీ స్వయంగా వీక్షించారు. అయితే, మైక్ ఫింక్ డ్యాన్స్ వీడియో ఇప్పటిది కాదని తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం ఐఎస్‌ఎస్‌లో లేరు. ముఖ్యమంత్రి హిమంత ఈ వీడియోను పోస్ట్ చేయడంతో వార్తల్లో నిలిచింది.

## దేశంలో అత్యధికంగా మల్కాజిగిరిలో 37లక్షలు..

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గాన్ని ప్రస్తావించారు. 131వ రాజ్యాంగ సవరణ తదితర బిల్లులపై చర్చ సందర్భంగా లోక్‌సభలో మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్యను హేతుబద్ధీకరించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల నాటికి అత్యధిక, అత్యల్ప ఓటర్లు ఉన్న పార్లమెంటరీ స్థానాలను పరిశీలిస్తే..

ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం.. దేశవ్యాప్తంగా ఐదు లోక్‌సభ స్థానాల్లో ఓటర్ల సంఖ్య 20లక్షలకుపైగా ఉంది. రెండు స్థానాల్లో ఏకంగా 30లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు.

తెలంగాణలోని మల్కాజిగిరి పార్లమెంటరీ స్థానం పరిధిలో 37.80లక్షల మంది ఓటర్లు ఉన్నారు. దేశంలోనే ఇది అత్యధికం. కర్ణాటకలోని బెంగళూరు నార్త్ నియోజకవర్గంలో 32.15లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్ స్థానంలో 29.48 లక్షలు, యూపీలోని గౌతమ్‌బుద్ధ నగర్‌లో 26.82లక్షలు, వెస్ట్‌దిల్లీ స్థానంలో 25.92లక్షల మంది ఓటర్లున్నారు.

కొన్ని పార్లమెంటరీ నియోజకవర్గాల్లో అత్యల్పంగా ఓటర్లు ఉన్నారు. ఈ జాబితాలో లక్షద్వీప్ తొలిస్థానంలో ఉంది. ఇక్కడ కేవలం 58వేల మంది ఓటర్లు మాత్రమే ఉండటం గమనార్హం.

దమన్ దీవ్‌లో 1.34లక్షల ఓటర్లు, లదాఖ్‌లో 1.9లక్షలు, దాద్రా నగర్ హవేలీ 2.83లక్షలు, అండమాన్ నికోబార్ దీవుల్లో 3.15లక్షలు మంది ఓటర్లు ఉన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ా×=) ప్రక్రియ అనంతరం ఆయా నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య కొంత మారే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## అన్న క్యాంటీన్లకు భువనేశ్వరి రూ.76 లక్షల విరాళం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఈ నెల 20న సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి భువనేశ్వరి అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఇచ్చారు. ఈ విరాళంతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో ఉచితంగా భోజనం అందించనున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లు.. లక్షలాది పేదల కడుపు నింపుతున్నాయన్నారు. రూ.5కే పరిశుభ్ర వాతావరణంలో పేదలకు భోజనం పెడుతున్నట్లు చెప్పారు.

## ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్ నౌకలకోసం వేట: అమెరికా వ్యూహం

హర్మూజ్ జలసంధి వద్ద కొరకరాని కొయ్యగా మారిన ఇరాన్‌ను లొంగదీసుకొనేందుకు అమెరికా మరో వ్యూహాన్ని తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్‌కు సంబంధించిన వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్లు ఎక్కడున్నా సీజ్ చేయాలనే వ్యూహంపై కసరత్తు చేస్తోంది. ఇరాన్ పోర్టులను దిగ్బంధించిన



అమెరికా.. దాని జలరవాణా వ్యవస్థను కూడా దెబ్బతీయాలని భావిస్తోంది. ఇరాన్‌కు అవసరమైన మెటీరియల్ సరఫరా చేసే నౌకలు.. ఇరాన్ చమురును తరలించే ట్యాంకర్లు అమెరికా రాడార్లలోకి రానున్నాయి. దీంతో ఉద్రిక్తతలు పశ్చిమాసియాను దాటి ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా వ్యాపించే అవకాశం ఉంది. ఇరాన్ నౌకలు నిన్న నౌకలపై కాల్పులు జరిపిన నేపథ్యంలో ఈ ప్రతిపాదనలు బయటకు రావడం విశేషం. పశ్చిమాసియాకు దూరంగా ఉన్న ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకోవడానికి పెంటగాన్ సిద్ధమవుతోందని అమెరికా మీడియాలో కథనాలు పేర్కొన్నాయి. ఈ వ్యూహం ఇరాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి పెంచుతుందని అమెరికా అంచనా వేస్తోంది.హర్మూజ్‌లో ఇప్పటి వరకు అమెరికా 23 నౌకలను అడ్డుకొంది. వీటిల్లో ఆయుధాలు లేదా చమురు ఉండే అవకాశం ఉందని అనుమానిస్తోంది. ప్రస్తుతం ఇరాన్ రోజుకు 16 లక్షల బ్యారెళ్ల చమురును విక్రయిస్తోంది. వీటిల్లో అత్యధికంగా చిన్న రిఫైనరీల ద్వారా విక్రయిస్తోంది. ఈ క్రమంలో ఇరాన్ నౌకలు, కంపెనీలు, వ్యక్తులపై కొత్త ఆంక్షలను కూడా అమల్లోకి తీసుకొచ్చారు.

## అమెరికాలో కాల్పులు.. 8 మంది పిల్లలు మృతి

అమెరికాలోని లూసియానాలో ఓ రద్దీ ప్రదేశంలో సాయుధుడు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది పిల్లలు మృతి చెందారు. మృతుల వయసు ఒకటి నుంచి 14 ఏళ్ల మధ్య ఉంటుందని ష్రీవ్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు. దాడుల అనంతరం నిందితుడు ఓ కారును తస్కరించి పారిపోయే ప్రయత్నం చేశాడు. వెంబడించిన పోలీసులు అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కాల్పులు జరపగా నిందితుడు చనిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. కాల్పులకు గురైన వారిలో కొందరు నిందితుడికి బంధువులని పోలీసులు భావిస్తున్నారు.

అయోవా వర్సిటీ సమీపంలో కాల్పులు..

మరోవైపు అయోవా యూనివర్సిటీ సమీపంలో కాల్పులు కలకలం సృష్టించాయి. ఆదివారం తెల్లవారుజామున స్థానికంగా విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో కొందరు కాల్పులు జరపగా.. ముగ్గురు విద్యార్థులు గాయపడినట్లు తెలిసింది. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# బీసీ ఉద్యోగుల సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

మే కార్తి దినపత్రిక నిజాంబాద్ జిల్లా ఇన్చార్జ్ కె నాగేష్

ఈరోజు హైదరాబాదులోని జల సౌదా వద్ద బీసీ ఉద్యోగుల సంఘం నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జరిగింది నూతన కార్యాలయంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మరియు నూతన సంవత్సర డైరీని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమానికి బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేశ బోయిన రమ వ్యవహరించారు ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగాన్ని సవరించి ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించిన విధంగానే బీసీ ఉద్యోగులు కూడా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు 60 శాతం ఉన్న బీసీ లకు ఉద్యోగ రంగాలలో 18శాంతం కూడా ప్రాతినిధ్యం లేదన్నారు బీసీ ఉద్యోగుల ప్రాతినిధ్యం జనాభా దామాషా ప్రకారం దక్కాలంటే ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పోస్టింగులు బదిలీలలో కీలక శాఖ హెచ్ఓడీలలో బీసీ ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలని బీసీ ఉద్యోగులపై ఏసీబీ పేరుతో వేధింపులు ఆపాలని బిసి రాష్ట్ర ఉద్యోగ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని






డిమాండ్ చేశారు బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీ.చంద్రశేఖర్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి రమా మాట్లాడుతూ బీసీలపై విధించిన క్రిమిలేరు రద్దు చేయాలని బీసీలకు బీసీ ఉద్యోగుల సంఘము గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న టీవీలను విడుదల చేయాలని రిపేరు ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని వారి డిమాండ్ చేశారు ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పద్మ నళిని గారు సెక్రటరీ జ్యోతి శీలం. గౌరవ అధ్యక్షులు రాధా రాణి గారు మెడికల్ బీసీ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ బోదు శ్రీనివాస్ ఎదీజఖూ. వర్కింగ్ ప్రెసిడెంట్ కోటాజిగారు వివిధ జిల్లాల బిసి వైస్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ బీసీ మహిళ ట్రెజరర్ అనురాధ రంగారెడ్డి జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మహేష్ ముదిరాజ్ మెదక్ జిల్లా అధ్యక్షులు శేష చారి మహబూబాద్ అధ్యక్షులు ఓంకార్ గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సీతారాం గారు నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు మరియు రాఘవేంద్రరావు రాజా వెంకటేష్ నిజాంబాద్ జిల్లా రీజినల్ సెక్రెటరీ శ్రీనివాసరావు ఆర్మూర్ డిపో చైర్మన్ కే నగేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కేజీబీవీలో ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ -20 ముస్తాబాద్

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి సోమవారం ప్రారంభించారు. కిచెన్, డైనింగ్ హాల్ ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్య శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద నిర్వహిస్తున్నారని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని గుర్తు చేశారు. మెనూ చార్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నా మని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ తదితర వసతులు ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఆకాంక్షించారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు.

**ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు



నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కూరగాయలు, పండ్లు స్వచ్ఛంగా ఉండేలా .. పోషక విలువలు ఉండేలా ఫ్రీజర్లు అందించామని తెలిపారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, విద్యాలయం ప్రత్యేక అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, జీసీడీఓ పద్మజ, సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను గూడెం తాడూరు ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**- రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ముస్తాబాద్ మండలం గూడెం, తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 ముస్తాబాద్





రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఐకేపీ ఐకేపీ ఆధ్వర్యంలో, తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతి పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఇతర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 239 కొనుగోలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ పై ఇప్పటికే మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార శాఖ అధికారి, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు. కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు తలారి రాణి, స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ఫరూఖ్, విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లచ్చాలు, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డి పల్లి లో మహంకాళి అమ్మవారి దశమ వార్షికోత్సవం

మేకార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇన్చార్జి తాళ్ల రవీందర్ రెడ్డి ఏప్రిల్ 20



సిద్దిపేట పట్టణంలోని ఒకటో వార్డు లింగారెడ్డి పల్లి లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారి దశమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అమ్మవారిని ఊరేగించి అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మరియు పంటలు బాగా పండి ప్రజలు సంతోషంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# 7వ వార్డులో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి కృషి

**- కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన సమస్య గా ఉన్న డ్రైనేజు సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆ వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ అన్నారు. సోమవారం వార్డులోని మురుగునీటి కాలువలను మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలించారు. ఈ సంధర్భంగా మురుగు నీటి కాలువ నిర్మాణంతో పాటు వార్డులో సమస్యక్ష పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెలగల దుర్గయ్య, వీరబత్తిని సదానందం ,మహమ్మద్ ఎజాజ్ అహ్మద్,మహమ్మద్ షరీఫా ఖాజా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్ గారు



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 20 ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్డిపేట,రాజన్నపేట,బండలింగంపల్లి పదిర,సింగారం, హరిదాస్ నగర్,రాగట్లపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరా బేగం గౌస్ , డీఆర్డిఓ గీత మేడం , ఏపిఎం సరస్వతి మేడం గారు స్థానిక సర్పంచులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్ మాట్లాడుతూ రైతులు వడ్లను కొనుగోలు కేంద్రాలలో అమ్మాలి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుంది దళారులకు అమ్మి రైతులు నష్ట పోవద్దు తేమ శాతం లేకుండా మియాచర్ వచ్చే విధంగా చూసుకోగలరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డైరెక్టర్లు, గ్రామ సర్పంచులు,వార్డ్ మెంబర్లు ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల గ్రామంలో.డిటిఆర్. ప్రారంభం

మేకార్తిది నపత్రిక ఏప్రిల్ 20 గంభీరావుపేట మండలం రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో సోమవారం 1వ వార్డులో లో వోల్టేజ్ సమస్య వల్ల నిత్యం కరెంటు పోవడం వల్ల ఇబ్బంది జరుగుతుందని తెలుసుకొని ఒకటో వార్డ్ సభ్యులు గొండ్లే తిరుపతి ఆధ్వర్యంలో నూతన 15 కె వి ఏ డిటిఆర్ ను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఇట్టి సాంక్షన్ కు కృషిచేసిన సర్పంచ్ నక్క ప్రశాంత్ టిజిఎన్పిడిసిఎల్ ఏఈ , ఏడిఈ. గంభీరావుపేట గార్లకు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని అదేవిధంగా గ్రామాన్ని విద్యుత్ సమస్య రహిత గ్రామంగా తీర్చిదిద్దామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ వార్డు సభ్యులు ఏడరపు దేవరాజు గ్రామ ప్రజలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 20 చందుర్తి మండల రిపోర్టర్.



చందుర్తి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు లింగంపల్లి వెంకటి ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వెంకటి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.... దేశం గర్వించదగ్గ నేతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,నవ్యాంధ్ర నిర్మాణంలో ఐటి అభివృద్ధికి చంద్రబాబు ముందు చూపు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

# ఘనంగా నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఒగ్గ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా చేర్యాల స్థానిక ఆఫీసులో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది . అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తరువాత నాయకులు కార్యకర్తలు సమావేశం ఏర్పాటులో రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతంకై సంకల్పం చుట్టాలని గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన సంక్షేమాలు ఇంకా తెలంగాణలో కండ్లకు కట్టినట్టు నేటికీ కనిపిస్తున్నాయని చంద్రబాబు నాయుడు తెలంగాణలో ని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు మూల స్తంభం లాంటి హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని తెలియజేస్తూ నిరంతరం శ్రామికుడిలా పనిచేయడం వల్లే ఆయనకు ప్రపంచంలోనే అభివృద్ధి ప్రదాత అనే పేరు వచ్చిందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఏల శ్రీనివాస్ పాము శివలింగం మేరు గోజు మోహన్ ఎండి ఇక్బాల్ నంగి శ్రీరాములు కరక చంద్ర రెడ్డి వాసం బిక్షపతి ఎల నవీన్ ఎల సాయి ఆకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెలతాడు చోరీ చేసిన వ్యక్తి రిమాండ్...

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 20 చందుర్తి మండల రిపోర్టర్.



పుస్తెలతాడు, ఫోన్ చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన భైరగోని అనిత అనే మహిళకు చెందిన 2.5 తులాల పుస్తెలా తాడు, సెల్ ఫోన్ ను 24.09.2025 రోజున తెల్లవారుజామున ఇంట్లో చొరబడి గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, అదే మరిగడ్డ గ్రామానికి చెందిన గసికంటి మహేందర్ అనే వ్యక్తి దొంగతనం చేసినట్లు నిర్ధారించారు. విచారణలో సనుగుల కు చెందిన తన బంధువు జలపతి సహాయం తో అతడు ముత్తుడ్ ఫైనాన్స్ లో పెట్టి 2 లక్షల 40 వేల రూపాయల లోన్ తీసుకున్నట్లు తెలిపాడు. కేసు విచారణలో చకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ రవి ని ఎస్సై రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీవాణి స్కూల్ ముస్తాబాద్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

మే కార్తి దినపత్రిక ముస్తాబాద్ ఏప్రిల్ 20



ముస్తాబాద్ మండల కేంద్రం లోని శ్రీవాణి స్కూల్ లో యూ కే. జి విద్యార్థులకి గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ జి శ్రీకాంత్ విచ్చేసి . అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులకు నైతిక విలువలతో పాటు-సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబింపజేసే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రైమరీ విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించినట్లు సర్టిఫికెట్స్ అందజేసి, వారికి ఉత్తేజాన్ని నింపడంతో పాటు, ఒక గుర్తింపుని ఇవ్వడం సంతోషదాయకం అన్నారు. ప్రిన్సిపాల్ తాళ్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని, పురాణ ఇతిహాసాలను పరిచయం చేయాలని, మహనీయుల అడుగుజాడల్లో పయనించే విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్య నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తేవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. మా పాఠశాల లలో చదువు తో పాటు సంస్కృతి సాంప్రదాయాలను మంచి క్రమశిక్షణను నేర్పించడం జరుగుతుందన్నారు ఆ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యక్ష పద్ధతిలో విద్యాబోధన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షురాలు లకవత్ దన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ జన్మదిన శుభకాంక్షలు తెలియజేసినా జనగామ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యావేక్షణ సమితి దిశ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్క శ్రీనివాస్.

# సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిది

- మానవత్వ వాదిగా,హేతు వాదిగా,అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి మలయ.
- సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.ఏప్రిల్ 20.

సాహిత్య రంగంలో అనేక స్వీయ అనుభవం,కవితా,రచనలపై ఆయనకున్న పట్టుదల ఎంతో శ్లాఘనీయమైనదని,సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిదని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. కరీంనగర్ జిల్లాకు చెందిన రేకుర్తి వాస్తవ్యులు ప్రముఖ కవి, రచయిత డాక్టర్ మలయశ్రీ ఇటీవల మృతి చెందడంతో సోమవారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మలయశ్రీ చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ వామపక్ష,అభ్యుదయ వాదిగా,కవితా రచనల పట్ల ఆసక్తితో అందులో అనేక మెళకువలు నేర్చుకొని,మానవాలి ఎదుర్కొంటున్న సమస్యలు,సవాళు ల్లను అవగాహన చేసుకొని,వాటిని అధ్యయనం చేసి ఎన్నో రచనలు చేసి పుస్తకాల రూపంలో ప్రజలకు అందించిన రచయిత అని,కులాల,మతాల,మానవత్వానికి సంబంధించిన అంతర్లీన అంశాలపై ఎన్నో ,ఎన్నెన్నో కవితలు,సామెతలు వ్రాసారని,మానవతా వాదిగా దోపిడీ రహిత పరిపాలన కొనసాగాలని,అంతరాలు లేని సమాజం కావాలని కోరుకునే వారని,30 ఏళ్ల క్రితం తాను చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా, సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో మలయశ్రీ రచించిన సామెతలు - హేతువాదం అనే పుస్తకాన్ని నాకు అంకితం చేయడం అత్యంత గొప్ప అవకాశంగా భావిస్తున్నానని,డాక్టర్ మలయశ్రీ కవిగా,రచయితగా,హేతువాదిగా,వామపక్ష అభ్యుదయ వాదిగా నీతి,నిజాయితీగా ఎంతో ఉన్నతమైన విలువలతో కూడా జీవితాన్ని గడిపారని,



సాహిత్య రంగంలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేందుకు నావంతుగా కృషి చేస్తానని, ఎల్ ఎం డి లో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మేధో వికలాంగుల పాఠశాలలో మలయశ్రీ రచనలపై ఓ కార్యక్రమం నిర్వహిస్తామని,అలాంటి మహనీయుని జీవిత లక్ష్యాలను నెరవేర్చేందుకు నేటి తరం వారు ముందుకు రావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మీ, పైడిపల్లి రాజు,సిపిఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ ఉన్నారు.

# నీటి పారుదల శాఖ భవనాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ - 20 ముస్తాబాద్

నామాపూర్ గ్రామంలో నీటి పారుదల శాఖ భవనాన్ని జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎస్డీఎఫ్ నిధులు రూ.31 లక్షలతో ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో నిర్మించిన ఉప కార్య నిర్వహక ఇంజనీర్, ఇరిగేషన్ సబ్ డివిజన్ నెంబర్ - 4 కార్యాలయ భవనాన్ని సోమవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో



ముందుకు వెళ్తున్నారని వివరించారు. సాగు అభివృద్ధి పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. నీటి పారుదల ప్రాజెక్ట్ ల పనులు వేగంగా పూర్తి చేసేందుకు .. రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు ప్రభుత్వం నీటి పారుదల శాఖకు భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు, రెసిడెన్షియల్ విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించామని, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, సర్పంచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- నూతన భవనంలోకి తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ -20 తంగంపల్లి,

విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

సోమవారం తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గడ్డం స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయపాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విస్తృత స్థలంతో, సౌకర్యవంతమైన వాతావరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా



ప్రతి అధికారి పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలోని, దమ్మన్నపేట, గజసింగవరం , సముద్రలింగాపూర్, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, చేతుల మీదుగా ప్రారంభించారు, మార్కెట్ చైర్మన్ కొమిరిశెట్టి విజయ



మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ఐకెపి సెంటర్ లోకి తీసుకువచ్చి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు, తాసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్దకు తెచ్చి మద్దతు ధర పొందాలని, ధాన్యము చివరి గింజ వరకు ఉంటాం ధాన్యం ఆరబెట్టి మట్టి, పొల్లు ,లేకుండా 17 మ్యాచ్ వచ్చేట్టుగా చూసినట్టయితే 40 కిలోల 600 గ్రాములు తూకం వేసి కొనుగోలు చేస్తారని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి మద్దతు ధర పొందాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ మారుతి రెడ్డి తో పాటు, పర్ష హనుమాండ్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హమీద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత రెడ్డి, దమనపేట ఉప సర్పంచ్ హమీద్, వార్డు సభ్యులు, వేణు, ఏపీఎం జయసుధ, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# పురాతన ఆలయమైన వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పురాతన ఆలయమైన వేణుగోపాలస్వామి ఆలయం నిర్మాణం వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి మరియు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# కొమురవెల్లి లో ఘనంగా మహాత్మా బసవేశ్వర్ జయంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

"శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మహాత్మా బసవేశ్వర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య పరాశ్రీ స్వామి వారు పాల్గొని బసవేశ్వర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా లింగబలిజ సమాజం అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడిగన్న మల్లేశం, ఆలయ అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, వీరశైవ లింగ బలిజ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు



యువకులు పాల్గొన్నారు."మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మా బసవేశ్వర్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, సత్యం, సేవాభావం వంటి ఉన్నతమైన విలువలను స్థాపించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపించిన మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని, కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత బసవేశ్వర్ గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, వారి సందేశాలను ప్రతి ఇంటికి చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందించడం ద్వారా సమాజం మరింత బలపడుతుందని తెలిపారు.

# పాలిస్టర్ వస్త్రానికి కూలి పెంచాలని ఏప్రిల్ 27 నుండి నిరవధిక సమ్మె

**– పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ము శం రమేష్**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 20 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

సిఐటియు ఆధ్వర్యంలో పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాలు. పవర్లూమ్ వార్పిన్ వైపని ఆసాముల సంఘాల ఆధ్వర్యంలో ఒకరోజు సమ్మె పాలిస్టర్ వస్త్ర వ్యాపార భవనం వద్ద దీక్ష నిర్వహించడం జరిగింది దీక్షలను పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ము శం రమేష్ ప్రారంభించడం జరిగింది దీక్షలో కూర్చున్న వారు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. కోడం రమణ. ఆసాముల సంఘం అధ్యక్షులు సిరిసిల్ల రవి. వార్పిన్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్లె సత్యం వైపని యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్. ఉడుతా రవి.ఎలిగేటి శ్రీనివాస్. ఆడెపు మోహన్. బాస శ్రీధర్.స్వర్గం శేఖర్.. రాజు బెజ్జగం సురేష్. సబ్బని చంద్రకాంత్ ఈ సందర్భంగా. ము శం రమేష్. మాట్లాడుతూ యజమానులు పాలిస్టర్ వస్త్రానికి కూలీ పెంపు పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఈనెల ఏప్రిల్ 27 నుండి నిరవధిక సమ్మెకు వెళ్లాలని దీక్ష సందర్భంగా అందరి సమక్షంలో నిర్ణయం చేయడం జరిగింది ఇప్పటికైనా యజమానులు వెంటనే స్పందించి సమ్మెకు వెళ్లకముందే కార్మికుల ఆసాముల కూలి పెంచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యవసరవస్తుల ధరలు. సంచల కు సంబంధించిన మిల్ స్టోర్ ధరలు 100% పెరగడం జరిగింది నాలుగు సంవత్సరాల నుండి కూలీ పెరగకపోవడం వలన కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పోషక హారం లోపించి అనారోగ్యాలకు గురవుతున్నారు. రెండు పూటల కడుపునిండా తినలేని పరిస్థితి ఏర్పడింది ఈ వృత్తిలో బతకలేమని చాలామంది కార్మికులు ఇతర వృత్తులకు వెళ్లడం జరుగుతుంది అయినా కూడా యజమానులు వాళ్ళ



లాభాల గురించి ఆలోచిస్తున్నారు తప్ప కార్మికుల గురించి ఆలోచించకపోవడం చాలా దుర్మార్గమైన చర్య ఏప్రిల్ 27 నుండి జరిగే నిర్వహిదిగ సమ్మెలో పవర్లూమ్ కార్మికులు ఆసాములు వారి పని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఏప్రిల్ 27 నుండి పాలిస్టర్ వస్త్రంతో పాటు ప్రభుత్వం వస్త్రాలను కూడా ఉత్పత్తి బంద్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నదాస్ గణేష్ ఎలిగేటి రాజశేఖర్ పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమంలో టెక్స్టైల్ కోర్స్

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ××ు టెక్స్టైల్ కోర్స్ ఆవశ్యకతపై అవగాహన కలిగిస్తున్న నేత కార్మికుల కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు ఆధ్వర్యంలో 19వ వార్డు కౌన్సిలర్ బొద్దుల శ్రీనివాస్,22 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ లింగంపల్లి గంగరాజు పాల్గొన్నారు. టెక్స్టైల్ కోర్సు చేయాలనే ఆసక్తి గల విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. పదవ తరగతి పాస్ అయి ఉంటే చాలు 23 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం 2500 కేంద్ర ప్రభుత్వం 5000 రూపాయలు అందచేస్తూ ఉచితంగా విద్యను అభ్యసించే అవకాశం కలదు టెక్స్టైల్ కోర్సు కు



మంచి భవిష్యత్తు ఉంది వ్యవసాయ రంగం తర్వాత టెక్స్టైల్ రంగమే గొప్పది. ప్రభుత్వ ప్రవేటు రంగంలో అనేక అవకాశాలు కలవు యువతకు విద్యార్థులకు చేనేత వారసత్వ సంపద పరిరక్షణ కొరకు ఈ కోర్సు చాలా ఉపయోగపడుతుంది. ఇది కోర్సు పై చేనేత జౌళి శాఖ అధికారులు విస్తృ ప్రచారం చేస్తున్నారు .... ఈ కార్యక్రమంలో శ్రీ గౌతమి మ్యాక్స్ సొసైటీ అధ్యక్షులు గౌడ శ్రీనివాస్ గౌతమీ పి ఎల్ మ్యాక్స్ సొసైటీ అధ్యక్షులు బోడ శ్రీనివాస్, సభ్యులు చందా రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.. గోపాల్ నగర్ చౌరస్తాలో ఐఐహెచ్టి టెక్స్టైల్ కోర్స్ పై అవగాహన కలిగించారు. జూన్12 చివరి తేదీ వెంటనే జైన్ కలరు. పరిమిత సీట్లు ఉన్నాయి.. విద్యార్థులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని. వేముల మార్కండేయులు కోరారు.

# త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**– తాసిల్దార్ మారుతి రెడ్డి, కొమ్మిశెట్టి విజయ, పర్శ హనుమాండ్లు ప్రారంభించారు**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 గంభిరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ స్టేజి వద్ద, త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి, తాసిల్దార్ మారుతి రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధి, పర్శ హనుమాండ్లు. చేతుల మీదుగా సోమవారం రోజు ప్రారంభించారు, మారుతి రెడ్డి మాట్లాడుతూ త్రినేత్రం స్వచ్ఛంద సంస్థ చేపడుతున్నటువంటి చలివేంద్రం, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు,





పర్శ హనుమాండ్లు మాట్లాడుతూ, రెండు జిల్లాలకు మధ్యలో పెద్దమ్మ స్టేజి వద్ద త్రినేత్ర సంస్థ చలివేంద్రం తొమ్మిశీది సంవత్సరాలుగాఅందిస్తున్నటువంటి సేవలను త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దమ్మ స్టేజి వద్ద వద్ద నుండి ప్రయాణించేవారు వేసవికాలం దాహాన్ని తీర్చే చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ సూచికమని, దీన్ని ప్రజలందరూసద్వినియోగంచేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో త్రినేత్ర స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, ప్రయాణికులు, పాల్గొన్నారు,

# ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ చేతుల మీదుగా ప్రశంసలు

**– సిరిసిల్ల వస్త్ర ప్రశంకే టెక్స్టైల్ చిరునామా**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా అంతర్జాతీయ టెక్స్టైల్ ఎక్స్పో నోవా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో విధులు నిర్వహించిన స్టూడెంట్ లకు మన సిరిసిల్ల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ కోర్సు స్టూడెంట్ లకు వాట్స్ పేషన్ సర్టిఫికెట్లు ,అప్లికేషన్ సర్టిఫికెట్లు ,అందజేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య. చేతుల మీదుగా అభినందనలు ప్రశంసలు అందుకోవడం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకే టెక్స్టైల్ చిరునామా. వీరి ప్రతిభకు అభినందనలు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించిన సోషల్ వర్కర్ వేముల మార్కండేయులు.

# డ్రైనేజీ తీశారు కుప్పలు తీయడం మరిచారు..

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 20 గంభిరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీలో మురికి కాలువ తీశారు,కానీ దానిని ఎత్తడం మర్చిపోయారు, దరియంబడ నడవాలంటే పోవస్తలేదు మురికి కాలువ కుప్పలు కుప్పలుగా,వేశారని దానిని వెంటనే తీసివేయాలని కాలనీవాసులు కోరుతున్నారు, లేకుంటే , కోళ్లు, పందులు, బోర్లీ, మళ్లీ యధా విధంగా డ్రైనేజీలో పడుతుందని, తెలిపారు మరియు,దోమలు తయారై మలేరియా అటువంటి వ్యాధులు వస్తాయని సుభాష్ నగర్ కాలనీ వాసు కోరుతున్నారు వెంటనే డ్రైనేజీ కుప్పలు తీసివేయాలని కోరారు,

# దేశాభివృద్ధికి జనగణన కీలకం..సీపీవో శ్రీనివాసాచారి

మేకార్తి దినపత్రిక



ఉమ్మడి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత హౌస్ లిస్టింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సీపీవో శ్రీనివాసాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి జనగణన సర్వేపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా డిజిటల్ సెన్సస్ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజలు సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శిక్షణలో భాగంగా ఆర్పీలు పాతూరి మహేందర్ రెడ్డి, దోర్నాల భూపాల్ రెడ్డి జనగణన సర్వే విధానాన్ని వివరించారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని శిక్షణ కార్యక్రమాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.దీనిపై స్పందించిన సీపీవో శ్రీనివాసాచారి జిల్లా గ్రంథాలయంలో ఏసీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారికి భోజనం, టీ, చల్లని నీరు, మజ్జిగతో పాటు కూలర్లను ఏర్పాటు చేయడం పట్ల ఖాద్రీ సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి, సత్యనారాయణ, హరిప్రసాద్, బిల్ల శ్రీకాంత్, అజయ్, మాలతి, మరియా, శైలజ, శ్రీలత, చంద్రశేఖర్, మధుసూదన్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించిన తోటి స్నేహితులు



మేకార్తి దినపత్రిక

ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామంలోని చిన్న నాటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించిన తోటి స్నేహితులు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నీరుకుళ్ళలో 1991-1992 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన గోవిందు కుమారస్వామి తండ్రి ప్రముఖ ఓగ్గు కళాకారుడు గోవిందు కొమరయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి పరామర్శించి వారి తండ్రి ఆత్మ శాంతించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని వారి కుటుంబానికి ప్రాగడ సానుభూతి తెలియజేశామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పావుశెట్టి శ్రీనివాస్, చిట్టి బొమ్మల పరమేశ్వర్ ,ఓదెల రవికుమార్, కందికొండ రాజేందర్ , ఉప్పునూతుల కోటి, తదితరులు అందరూ పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ!

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ ప్రతినిధి భూపాలపల్లి జిల్లా: ఏప్రిల్20



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సీఎం రేవంత్ రెడ్డి, కాళేశ్వరం చేరుకొని అక్కడ ఉన్న కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శిం చుకున్నారు. అనంతరం రూ 198 కోట్లతో చేపట్ట బోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి,భూమి పూజ చేశారు. అనంతరం మేడిగడ్డకు చేరుకుని ఈ ఎన్ డి ఎస్ ఏ చైర్మన్ అనిల్ జైన్ తో కలిసి బ్యారేజ్ ని పరిశీలిం చారు. అక్కడ ఇరిగేషన్ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , ఎన్ డీఎస్ ఏ ఛైర్మన్ అనిల్ జైన్ వున్నారు.ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం అందజేశారు. అనంతరం సీఎం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ శుభానంద (పార్వతి) అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రాలతో సీఎంను సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అర్చకులు తీర్థప్రసాదం అందించి ఆశీర్వచనం చేశారు. సీఎం రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. అక్కడి నుంచి కాటారం మండలంలోని నస్తూరిపల్లి లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

**- ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**- వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ -20 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం, హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బీఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. బీఎల్ఓలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

సమావేశంలో ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఎన్నికల అధికారి రెహమాన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెశీపొందిస్తాయి అని అంటున్న...



సర్పంచ్ దిడ్డి మోహన్ రావు టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి ఆదేశాల మేరకు... మాజీ జెడ్పీ చైర్ పర్సన్ మరియు టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్ బడే నాగజ్యోతి గారి సూచనల మేరకు.. తాడ్వాయి మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శ్రీ కారుకొండ సారలమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్ కు హాజరైన సర్పంచ్ దిడ్డి మోహన్ రావు.. రెండవ బహుమతి సాధించిన జట్టు కు 15000 రూపాయలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని సర్పంచ్ దిడ్డి మోహన్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు, ,మాజీ ఎంపిటిసి ముంద్రాతి రాజమౌళి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్,మాజీ సర్పంచ్ మేడిశెట్టి నరసింహయ్య, మాజీ ఎంపిటిసి దానక నర్సింగరావు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ బీసీ సెల్ నాయకుడు గండు బిక్షపతి కాటాపూర్ అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గంగెళ్ళి విజయ్, మైపతి విజయ్,యూత్ నాయకులు అనిల్ ౹్రా, మబ్బు నవీన్,గ్రామ పెద్దలు, ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## గౌరారం టోల్గేట్ వద్ద అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా ఉచిత హెల్మెట్లు పంపిణీ

**జీరో ఎన్ఫోర్స్మెంట్ డే సందర్భంగా హెల్మెట్ లేని వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ**



మేకార్తి దినపత్రిక

పెనుబల్లి మండల పరిధిలోని గౌరారం టోల్గేట్ వద్ద ఎస్సై కే వెంకటేష్ ఆధ్వర్యంలో అలై పోగ్రామ్ లో భాగంగా జీరో ఎన్ఫోర్స్మెంట్ డే సందర్భంగా హెల్మెట్ లేని మోటార్ వెహికల్స్ ను ఆపి కౌన్సిలింగ్ తో పాటు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెల్మెట్లు ధరించకుండా ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న 45 మంది వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య స్టేషన్ సిబ్బందితోపాటు 60 మంది మోటార్ సైకిల్ రైడర్స్ పాల్గొన్నారు

## ఇ.వి.సతీష్ కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొనా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**- హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



మేకార్తి దినపత్రిక

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు సోదరులు, తెలుగు యువత నాయకులు దివంగత ఇ.వి. సతీష్ కుమార్ దశదిన కర్మ కార్యక్రమంలో నేడు హనుమకొండలో పాల్గొని హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎంపీ కడియం కావ్య టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మేయర్ గుండు సుధారాణి మరియు కార్పొరేటర్లు పాల్గొని సతీష్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పని ఒకరిది పెత్తనం ఒకరిది బారడ్ రమేష్ ని కఠినంగా శిక్షించాలని ఎస్ ఎస్ ఓ సత్యనారాయణ గౌడ్ కు ఫిర్యాదు

**- ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు**



భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో నిన్న జరిగిన మున్సిపల్ సమావేశంలో ఒక దళిత ప్రజా ప్రతినిధి ని అగౌరపరిచేలా ప్రవర్తించిన బారడ్ రమేష్ ను కఠినంగా శిక్షించాలని అంతేకాకుండా ఎమ్మెల్యే పట్ల కూడా అనుచితంగా వ్యవహరించిన రమేష్ మతిస్థిమితం కోల్పోయినట్లు తెలుస్తుందని అందుకే మరోసారి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. అర్హత లేని వ్యక్తి మున్సిపల్ లోకి ఎలా వచ్చారని మందుల బాలు ప్రశ్నించారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు బొల్లం అనూషఅరుణ్, శ్రావణ్ గౌడ్, పోచంపాడ్ శ్రీనివాస్ ,బోచకర్ శ్రీనివాస్, బొట్టు రాజు, బీజేపీ రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, మరియు పులి యుగంధర్, కలిగొట ప్రశాంత్, మిర్యాల్కర్ కిరణ్, భరత్,కుమార్,అరుణ్,మధు,గోపి,రాజశేఖర్, కృష్ణ, రేగుళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చికిత్సతో ప్రజలకు ఉపశమనం : పర్స శ్యామ్ రావు



ఆదివారం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని స్కంద హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎం.జె.ఎం.ఎస్.ఎస్ అధ్యక్షులు పర్స శ్యామ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆయన స్వయంగా పరీక్షలు చేయించుకున్నారు. వైద్యుల సేవలను అభినందించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. జి.సి. ప్రసన్న కుమార్, డా. శరత్ సాయి (ఆర్థోపెడిషియన్), డా. మనోజ్ఞ (జనరల్ ఫిజీషియన్), డా. శ్రీనాథ్ వాసగిరి (న్యూరో ఫిజీషియన్), డా. రవిశంకర్ పాల్గొని రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ అవకాశాన్ని సమీప కాలనీల వాసులు, గ్రామ ప్రజలు, కొల్లూర్ డబుల్ బెడ్‌రూమ్ నివాసులు సద్వినియోగం చేసుకోవాలని పర్స శ్యామ్ రావు కోరారు. ఇలాంటి శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## ఆకునూరు జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



మేకార్తి దినపత్రిక

సైదాపూర్ మండల్ ఆకునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1996-97 లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జరిగింది. ఈ ఆత్మీయ పలకరింపులతో మధుర జ్ఞాపకాలు, పరిచయ కార్యక్రమాలతో ఆత్మీయ సమ్మేళనం ఉత్సావంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి అధ్యాపకులను సన్మానించారు.

## శ్రీశైలం వెళ్తున్న యాత్రికులకు రోడ్డు పక్కనే కనిపించిన ఎలుగుబంటి

**- నల్లమల అభయ అరణ్యంలో కనువిందు చేస్తున్న జంతుజాలం**



మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవుల్లో ఉన్న జీవరాశులను మరియు ప్రకృతి అందాలను వీక్షించుకుంటూ శ్రీశైలం దర్శనానికి వెళుతున్న యాత్రికులకు ఈరోజు ఉదయం వటవర్లపల్లికి దోమల పెంటకు మధ్య మార్గంలో రోడ్డు పక్కనే ఏలుగు బంటి కనిపించి సందర్శకులకు కనువిందు చేసింది. శ్రీశైల మల్లన్న దర్శనానికి వెళుతూ ప్రకృతి అందాలను వీక్షిస్తున్న సమయంలో వారికి ఒక్కసారిగా వారికి ఎలుగుబంటి కనిపించడంతో భయభ్రాంతులకు గురయ్యారు. మరి కొందరు మాత్రం కెమెరాలలో వీడియోలు తీయడం ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రగతిపై నిర్వహించిన సమీక్షలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ధనసరి అనసూయ (సీతక్క) తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



మేకార్తి దినపత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా, ములుగు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) అధ్యక్షతన, ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేడారం సమ్మక్క--సారక్క అమ్మవార్లను మంత్రులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక హరిత హోటల్‌లో ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాసంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రులు సూచించారు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తంబళ్ల రవి

**- గణేష్ ఎంటర్ప్రైజెస్ మందలపల్లి వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ**
**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం**



మేకార్తి దినపత్రిక

హనుమాన్ టెంపుల్ దగ్గర గణేష్ ఎంటర్ప్రైజెస్ మందలపల్లి వారీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో తంబళ్ల రవి ముఖ్య అతిథి గా హాజరైయారూ వాహనదారులకు,వాకర్స్ కి మజ్జిగ పంపిణీ చేసారు,ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది...అత్యవసరమైతేనే తప్ప మధ్యానం పూట బయటకు రావొద్దని, ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఇ కార్యక్రమలో గుడిమెట్ల కిషోర్, గుడిమెట్ల నాగ మౌనిక, కన్నం పద్మావతి,సుమా, ఇందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి : పిలుపునిచ్చిన ఎండపల్లి మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్



మేకార్తి దినపత్రిక

జగిత్యాల జిల్లా లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయవలసిందిగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ పిలుపునివ్వడం జరిగింది మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మన ఎండపల్లి మండలానికి 1500 మంది నాయకులు కార్యకర్తలను తరలి రావాల్సిందిగా మాజీ మంత్రి కొప్పుల తెలుపడం జరిగిందని వారు చెప్పిన విధంగా ఎండపల్లి మండలంలోని 1500 మంది పార్టీ శ్రేణులు తేదీ 20 ఏప్రిల్ సాయంత్రం 6:00 సమయానికి సభకు చేరుకొని "కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ"ను విజయవంతం చేయవలసిందిగా ఎండపల్లి మండల నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చిన ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com